# హాసచరిత్ర





నిజం చెప్పడానికి ఏదో భయం. కళ్ళితాన్ని కూడా దూరానికి నెట్టి, ఆ స్థానే కూర్చుం టుంది ఒక్కొకసారి నిజం. ఎన్నో సంవత్సరాలు గతించి, ఆ సంఘటనలన్నీ హృదయంలో గజిబిజిగా అల్లుకొని ఉండగా వాటిని విప్పుతూ వరుసగా కూర్చాలంటే కష్టమే.

రాజేశ్వరి, నేను చిన్నప్పటినుండి ఒకేచోట మెలుగుతూ వచ్చాము. ఆ పిల్ల నాకంటే ఒకటి రెండేళ్ళు పెద్దదే అయినా, చూపరులకు నేనే పెద్దవాడులా అగుపించేవాడిని. అదికాక, ఇద్ద రమూ ఒకే బడిలో, ఒకే తరగతిలో ఉండటం, నేను గర్వపడటం, తాను కించపడటం జరిగేవి. చదువుకొనేటప్పుడు, యింటిదగ్గర, ఆట విడుపులో బడి ప్రాంగణంలో గంతులు వేసే టప్పుడు అనుక్షణం ఆ పిల్లను నేను విడి పిస్తూనే ఉండేవాడిని. ఆ పిల్ల కళ్ళు వాచేలా ఏడుస్తూ, పరికిణీతో కళ్ళు తుడుచుకుంటూ

ఉంటే నాకు ఏదో గొప్పగా ఉండేది. ఆ పిల్ల నా బలంముందు ఎప్పుడూ తల ఒగ్గవలసిందే. పంతులుచేత చిలిపిపనులకు చేతిమీద బెత్తం దెబ్బలు తినేటప్పుడు, ఆ పిల్ల ఫిర్యాదు చేసి ఉంటుందని, 'బడి విడవనీ. నీ పని చెప్తా' అన్నట్లు ఆ పిల్ల ముఖంలోకి చూచేటప్పటికి రాజేశ్వరి బెదిరిపోయేది. గంట వినిపించిన తత్‌క్షణమే నేను వెతుక్కునే అవసరం లేకుండా నా ప్రక్కన వచ్చి నిలబడుతుండేది, బిక్కుబిక్కుమంటూ. "నేను చెప్పలేదు, కేసరి!" అని కన్నీళ్లు తిప్పుకునేది. నేను గంభీరంగా ముందడుగు వేస్తుంటే, ఆ పిల్ల నా ప్రక్కనే అనుసరించేది. నే నెన్నివిధాల తనను చీటికీ మాటికీ కొడుతున్నా, నన్ను విడిచిపెట్టేదికాదు. పొడవైన ఆ పిల్ల జడ పట్టుకొని బలంగా లాగుతున్నప్పుడు గట్టిగా ఏడ్చేది. "ఏడ్వక. ఊరుకో" అంటూ జేబులోని రేగువళ్లు వాలుగు చేతిలో పెట్టి గద్దించేవాడిని. ఆ పిల్ల గుట్టు చప్పుడు కాకుండా కళ్లు తుడిచేసుకునేది. మళ్లీ గంటఆగి, ఆటల్లో మునిగిపోయేవాళ్లం.

ఆటల్లో రాజేశ్వరి ఒంటిమీద పొరపాటున కూడా ఎవరూ చెయ్యి చేసుకునేవారు కాదని నాకు ఇంకా జ్ఞాపకం ఉంది. ఓసారి, మున్సబుగారి చిన్నాడు రాజేశ్వరిని గట్టిగా గిచ్చాడు. అంతవరకూ పై చర్మం ఊడి రక్తంకూడా కారింది. పంతులుగారు చిన్నాడిని శిక్షించలా. గదమాయించారు. అంతే. రాజేశ్వరి నా ముఖంలోకి చూసి, దీనంగా కళ్లు తుడుచుకొంది. ఆ దీనత్వంలో నా మూలానే ఆ పిల్ల అందరకూ అలుసయిపోయిందని నా కనిపించింది. నాకు కోపం కట్టలు తెగింది. ఫలితం? చిన్నాడి తల చిల్లు పడింది. రాజేశ్వరి బెదిరిపోయింది. ఇద్దరం పరుగుతీశాం, ఎవరి ఇళ్లల్లో వాళ్లం దూరిపోయాం. అంతటితో రాబోయే ప్రమాదం అంతరించిపోయిందని మా దృఢ విశ్వాసం. కాని, ఈ చిన్న ఉదంతం పెద్దవాళ్లల్లో, ఎందాకా వచ్చిందో నేను వ్రాయదలుచుకోలేదు. అంతే. అప్పటినుంచీ రాజేశ్వరిని కొట్టడానికి ఎవరికీ గుండెలు లేవు. నేనూ ఆ పిల్లను ఏడిపించటం తగ్గిపోయింది.

చిన్నప్పుడు రాజేశ్వరి సన్నగా, ఎర్రగా, బారెడు జడతో పరికిణీ కట్టుకొని, కురుచపాటి జాకెటు వేసుకొని, అమాయకంగా నాతో బడికి వచ్చేది. ఇరుగు పొరుగు కాకపోయినా, ఒకే వీధిలోవాళ్లం కావడం మూలంగా, మే మిద్దరం ఎప్పుడూ విడిపోలేదు. అదీకాక అతేద్యమైన నా బలసంపన్నత, నా శౌర్యం ఆ పిల్లను ఆకర్షించాయి. ఇది ఎలిమెంటరీ స్కూల్లో చదువుకొన్నంతవరకే. ఆ తరువాత రాజేశ్వరి బాలికల హైస్కూలులో చేరింది.

* * * *

తెలీకుండానే దినాలు గడిచిపోతున్నా, రాజేశ్వరిని చూసి గడిచిన దినాల్లోకి మళ్లడం ఒక్కోసారి జరిగేది. హఠాత్తుగా ఆ పిల్ల

*మనిషి దుర్మార్గుడు కాడు; మంచివాడే వస్తుతః. కాని, బలహీనుడు. నిజం తెలుసుకొనడానికి తగిన ధైర్యం మృగ్యం. ఇక మిగిలే దేమున్నది? అసత్యాన్ని సత్యంగా భ్రమించి ఆశ్రయిస్తాడు. తనను తనే శిక్షించుకొంటాడు. అంతటితో అయిపోతుందా కథ?*

ఓణీలు వేసుకోవటం మొదలుపెట్టింది. అప్పుడప్పుడు వాళ్ల యింటికి వెళ్తూ ఉండేవాడిని. ఇద్దరం స్కూలు విషయాలు, పుస్తకాల విషయాలు, పాఠాలు ఎందాకా అయినాయి మొదలైన వాటిగురించి చర్చించుకుంటూ ఉండేవాళ్లం. రాజేశ్వరి తల్లి నన్ను ఎంతో ప్రేమించేది. ఆమె ఆప్యాయత ఇప్పటికీ మరిచిపోలేను. బడినుంచి రాగానే, మా ఇద్దరికీ ఏదో ఒకటి తినటానికి ఇస్తూ ఉండేది. రాజేశ్వరిని నేను అలా కొట్టకూడదనీ, ఇద్దరం అక్కా తమ్ముళ్లలా ఉండాలనీ బోధించేది. ఆమె చెప్పే ప్రతిది నాకు అక్కడినుండి త్వరగా వెళ్లిపోవడానికి ప్రతిబంధకంగా ఉన్నా ప్రతిదానికీ బుర్రమాత్రం ఆడించేవాడిని. ఆనాటి సంఘటనలు గతించి ఈనాడు ఓ అనుభూతిగా మాత్రమే నిలిచి పోయినాయి. అవి గుర్తుకువచ్చి ఇప్పుడు హృదయం తెలియని ఆనందావేశాలతో, దుఃఖంతో బరువెక్కుతున్నది. అది వదిలిపెట్టండి.

ఒకనాడు అనుకోకుండా జరిగిన సంఘటన మాలో చాలా మార్పును తీసుకువచ్చింది. ఆదర్శాలు, ఆశయాలు అనేవాళ్లను, వాటికోసం ప్రాకులాడేవాళ్లను ఇలాంటివి తికమకపెట్టి, వాళ్ల బ్రతుకుబాటలో గాడిని తప్పిస్తాయి. ఎందుకో తెలియదు. ఆ దినం ప్రతిరోజూ వచ్చే రోడ్డుకాక గర్ల్స్ స్కూలు వైపు నడక సాగించాను. జట్లు జట్లుగా ఇదే రోడ్డున వచ్చే కాలేజీ కుర్రాళ్ళు, ప్రయత్నంగా వచ్చే హైస్కూలు కుర్రాళ్లు ఆడపిల్లల వెంటబడి ఏవో మారుపేర్లు పెడుతూ సైకిళ్లు రోడ్డుకు అడ్డంపెట్టేవాళ్ళు, ఆడపిల్లల ప్రక్కలంటా రాసుకొంటూ వెళ్లేవాళ్ళు, అది చూసి గేలిచేసి వెకిలిగా నవ్వేవాళ్ళు — అంతవరకూ చూడని నాకు ఏదో అసహ్యం, సిగ్గు అనిపించి, నా జాతిమీద నాకే ఏదో తెలియని క్రోధం పుట్టింది. గబగబా నడుస్తూ మా రోడ్డులో కలిసే మలుపు తిరిగాను. రాజేశ్వరి తొట్రుపడుతూ నడుస్తున్నది. పరికిణీ అడ్డులేకుంటే పాపం పరుగెత్తి? ఉండేదేమో నాకు తెలియనివాళ్ళు ముగ్గురు — బహుశా కాలేజీ కుర్రాళ్ళు అయి ఉంటారు — ఆమె వెంట పడ్డారు. ఆ రోడ్డున జనం అంత రద్దీగా లేకపోయినా అసలు లేరని కాదు. చూసిన ఎవరూ వాళ్లను మందలించటం జరగలేదు. అందులో ఒకడు మరీ రాజేశ్వరి ప్రక్కకుపోయి ముఖానికి ముఖం తాకించినంత దగ్గరగా ముఖంపెట్టి ఏమేమో అంటున్నాడు.

## షెక్కెం నరసింహారావు

మిగతా ఇద్దరూ కొద్ది దూరంలో నవ్వుతూ త్రుళ్లుతూ నడుస్తున్నారు. ఇదేమీ పట్టించుకోనట్టు, తనకు తెలీనట్లు ఎర్రబడిన ముఖంతో గబగబా నడుస్తున్నది, ఎప్పటికి ఈ నరకం నుంచి బయటపడుతానా అన్నట్లు రాజేశ్వరి. నాకు ఉద్రేకం హెచ్చింది. నేను చాలా దినాల నుంచీ ఎవరితోనూ మల్లయుద్ధం చేయలేదు. ఫుట్‌బాల్, వాలీబాల్ పోటీలలోమాత్రం కొన్ని స్కూళ్ళ టీములను ఓడించి ప్రశంసాపత్రాలూ, బహుమతులూ పొందాను. సహజంగా బలమయిన నా కాళ్ళూ, చేతులూ ఈ ఆటల్లో రాటు తేలినాయి. బలమయిన నా కండరాల బిగువునుంచి వెలువడిన శక్తికి ఆ సుకుమారమైన దవడ వారం రోజులవరకూ తనది కాలేదని తరువాత తెలిసింది. మిగతా ఇద్దరూ అంతు లేకుండా పారిపోయారు. రాజేశ్వరి హఠాత్తుగా జరిగిన ఈ సంఘటనకు భయవిహ్వల అయి "ఇక చాలు, తమ్ముడూ!" అని నా చెయ్యి పట్టుకొని గబగబా లాక్కుపోయింది. ఈ సంఘటన వలన రాజేశ్వరికి జరిగిన మేలుతోపాటు నాకు జరిగినది కీడేనని నా జట్టువాళ్ళు నొక్కి చెప్పారు. కొంచెం మనస్పర్ధలున్న నా రెండు జట్లూ (ఫుట్‌బాల్, వాలీబాల్) ఈసారి ఏకమయి నా రక్షణకు దీక్ష వహించాలని తీర్మానించుకొని, అనుక్షణం అప్రమత్తత వహించారు. నేను నవ్వి ఊరుకున్నాను. అంతే. వాళ్లను వారించలేదు. ముఖ్యంగా వాళ్లు ఒకటయినందుకు మొత్తం బడే సంతోషించింది. అదట్లా వదలండి.

రాజేశ్వరి మళ్లీ బడిముఖం చూడలేదు. నాకు వెనుకా, ముందూ ఎవరూ లేరు. నేను ఒక్కడినే కావడం మూలంగా రాజీని నేను చెల్లెలుగా భావించాను. అయిష్టంగానే రాజీ బడి మానింది. అందుకు నా ప్రమేయం లేకపోలేదు. ఆ తరువాత ఆడపిల్లలపట్ల జరిగిన ఒకటి రెండు అక్రమమయిన పనులు విని రాజీ తల్లి వణికిపోయింది. రాజీని ఒప్పించినందుకు నన్ను అభినందించింది.

* * *

నేను తరుచుగా కాకపోయినా రాజీ యింటికి వెళ్తూ ఉండేవాడిని. తనకు కావలసిన పుస్తకాలు నాచేత తెప్పించుకొంటూ ఉండేది. మళ్లీ నాకు జాగ్రత్తగా ఇస్తూ ఇంకో పుస్తకంపేరు చెప్పి తప్పకుండా తెచ్చిపెట్టమని బ్రతిమలాడేది. రాజీ నన్ను "తమ్ముడూ!" అని పిలిచినా నన్ను తనకంటే పెద్దవాడిలాగానే భావించిందనటంలో సందేహం లేదు. నేనంటే ఒక విధమయిన భయం, విశ్వాసం ఆమెలో ఉండి, గౌరవ

భావమూ ఉండేది. ఒకసారి ఒక మిత్రుడిదగ్గర చలం 'స్త్రీ' చూసి అడిగాను. వాడు ఇచ్చాడు. దాన్ని రాజీకి ఇచ్చాను. ఆ తరువాత మొత్తం చలం సాహిత్యం సేకరించటంలో మునిగిపోవలసి వచ్చింది. అలాగే ఓసారి శరత్ 'బ్రాహ్మణ పిల్ల' తేవటం జరిగింది. దానితో ఒక నలభై రూపాయల పుస్తకాలు కొనవలసి వచ్చింది. ఒక విధంగా రాజీకి నేను అన్యాయం చేశావా? అని ఆలోచిస్తూ ఉండేవాడిని. తానూ చదువుకోవాలని, డిగ్రీలు తెచ్చుకోవాలని ఆశించి ఉండదా? అటువంటప్పుడు నేను ఎలా క్షంతవ్యుణ్ణి? అని పరితపిస్తూ, కనీసం ఇలా అయినా ఆమె సాహిత్యాభిలాషను పెంపొందించడానికి ప్రయత్నం చేసేవాడిని. అన్ని పుస్తకాలూ ఒక్కసారి తేగానే "కొన్నావా?" అని ఆశ్చర్యపోయింది. డబ్బు ఇవ్వబోయింది. నేను మందలించాను. శరత్ 'శ్రీకాంత' ఒకటికి రెండుసార్లు చదివి ఒక్కోచోట తన కర్థం కావటంలేదనీ, విడమరిచి చెప్పమనీ కోరేది. "వయస్సులోనే కాదు; సాహిత్యంలో నాకంటే నీవే ఎక్కువ. నీకు అర్థం కాకపోతే నేను చెప్పగలనా?" అంటే, "బి. ఎ. చదువుతున్నావ్. ఈ విధంగా నన్ను మభ్య పెట్టడం నీకు న్యాయం కాదు" అనేది. "నీకు శరత్ భాష బాగా వంటపడుతున్నది, రాజీ. నిజంగా ఇది గర్వించదగ్గది" అని నేను నవ్వుతూ అనేవాడిని. నిజంగా రాజీ నాకంటే ఎక్కువ పుస్తకాలు చదివింది. అందు కామెకు బోలెడంత తీరిక. బి. ఎ. చదువుతూ నేనూ అప్పుడప్పుడు ఆమె చెప్పిన పుస్తకాలు చదివాను. వాటిపై ఇద్దరం చర్చించి నిర్ధారణకు వచ్చేవాళ్లం. కాని, శరత్ శేష ప్రశ్న మాకు శేష ప్రశ్నగానే మిగిలిపోయింది. నాకు బాగా జ్ఞాపకం. ఒకసారి రాజీ అంది—"మన చలంకంటే, శరత్ ఏమంత గొప్ప రచయిత కాదు; ఆ రచనా శైలి, ఆ నిపుణత, ఆ హృదయాలను ఆకట్టే శక్తి, మానవత్వంమీద మిక్కిలి ప్రేమ లేకుంటే" అని.

* * *

రాజీ వివాహం నిశ్చయమయిందని హఠాత్తుగా విని నేను ఆశ్చర్యపడ్డాను. ఆమె తల్లిని అడిగితే నిజమేనని తలఊపింది. రాజీని అడిగాను—"నీకిష్టమయిందా?" అని. మూగగా తలఊపింది. "చూశావా?" అంటే, "లేదు" అంది. "మరి ఏమిటి ఈఘోరం?" అంటే గంభీరంగా అంది: "నీకు ఘోరంలాగా ఉంది కాని ఇది జరగవలసిన పెళ్లి. నిర్ణయింపబడింది, బహుశా నేను పుట్టకముందు. అటువంటప్పుడు, నేనుచూసినా, చూడకపోయినా యిదేమీ ఆగిపోదు." నిశ్చేష్టుడ వయ్యాను. "ఎవరు? ఏమిటి?" ఇత్యాది అడగబోయి ఆగిపోయాను. తరువాత తెలిసింది, వాళ్లకు దగ్గర బంధుత్వమేనని. అతగాడు బహుశా పెళ్లి అయిపోయిన తరువాత ఇక్కడే స్వంత మేడలో స్థిరపడతాడు భార్యతో. అతనికి తల్లి తండ్రీ లేరు. మేనత్త ఒకతె ఉండేది. ఆమె యిటీవలే పోయింది. ఆస్తి బాగా ఉంది. అయినా అతను కూర్చొని తినే పక్షిభావం కలవాడుకాదు. అతని వయస్సు అంత ఎక్కువదేమీ కాదు. రాజీ స్కూలు ఫైనల్ తో ఆగిపోతే అతను అది పూర్తిచేశాడు. నేను అతణ్ణి చూశాను. చాలా నిదానంగా, మర్యాదగా మాట్లాడాడు. వయస్సులో నాకంటే నాల్గైదేళ్ల పైవాడులాగా కనిపించాడు. నిజానికి అంతే. ఎన్నో ఏళ్లనుండి నిర్మానుష్యంగా ఉన్న తన స్వంత మేడకు మరల చాలా కాలానికి మరమ్మత్తులు పూర్తి చేయించి, సుందరంగా అలంకరించడంలో నిమగ్నుడయి ఉన్నాడు. నేవెళ్లటంతోనే ఎంతో ఆప్యాయంగా ఆహ్వానించాడు. పనివారితో ఏమిటేమిటో చెప్పాడు. వారు క్షణంలో అన్నీ ఏర్పాటుచేశారు. మధ్యాహ్నం పార్టీలాంటిది ఏర్పాటయింది. నేను యిదంతా ఎందుకని, తొందరగా వెళ్లాలని అన్నాను. అతను ఎంతో మొగమాట పెట్టాడు. మొత్తంమీద అతను చాలా మంచివాడు. ఏ దుర్గుణమూ ఉన్నట్లు నాకు అనిపించలేదు. ఆ తరువాత కొన్ని క్షణాలకు నేను అతనివద్ద నుండి వీడ్కోలు తీసుకొన్నాను. రాజీని కలుసుకొని చెప్పాను. ఆమె నే చెప్పినదంతా విని ఓ మూగ నవ్వు నవ్వింది. కొద్ది దినాల తరువాత రాజీ పెళ్లి వైభవంగా జరిగింది.

* * *

కాలం గడిచిపోతున్నది. నేను బి. ఎ. పూర్తి చేసి ఎమ్. ఎ. కోసం జబ్బల్‌పూర్ వెళ్లాను. సంవత్సరం గడిచింది. ఈలోపు ఒకటి రెండు సార్లు నేను మా ఊరు వచ్చాను. రాజీ యింటికి వెళ్లాను. ఒకటి రెండు సార్లు భర్త, భార్య యిద్దరూ స్వాగతం యిచ్చారు. కాని ఆ తరువాత మాత్రం అలా జరుగలేదు. విడివిడిగా మాట్లాడాను. నేను గ్రహించాను, వాళ్ళు యిద్దరూ అంత అనురాగంతో మసలటం లేదని. అయినా తాము దంపతులమన్న సంగతి మాత్రం గుర్తుకు తెచ్చుకుంటూ ఉండవచ్చు అనుకొన్నాను.

ఎమ్. ఎ. డిగ్రీ తీసుకొని వచ్చాను. రాజీ చిట్టి పాపతో దర్శనం యిచ్చింది. నాకు కంపెనీలో మానేజర్ ఉద్యోగం రాబోతున్నది. దానికి కొంత గడువు ఉంది. ఈ మధ్యకాలంలో పాపతో నేను ఆడుకోవచ్చు అనుకొన్నాను. రాజీ భర్త ప్రసాదరావు పాపను క్షణం వదిలి ఉండలేడు. ఇంటి పనులన్నింటికీ నౌకరులు ఉన్నారు. రాజీ యింటి తలుపు తెరలు చూస్తే ఆమె ఎంతటి ఐశ్వర్యవంతురాలో ఊహించుకోవచ్చు. అంత ధనవంతురాలు ఏదో వెలితిగా, ఏదో కోల్పోయినట్లు అంత యింటిలోనూ ఉంటుండటం నేను గమనించాను. ఈ విషయంలో ఆమెను ప్రశ్నించాలని చాలాసార్లు ప్రయత్నించి విఫలుణ్ణయాను. ప్రసాదరావు నాతో తమ దాంపత్య విషయాలు ఏమీ మాట్లాడడు. తామెంతో అనురాగంతో ఉంటున్నట్లు తమ యిరువురికి ప్రేమ చిహ్నం ఈ పాప అని మురిసిపోతూ చూపిస్తాడు. అతడు ఎంత గంభీరంగా ఉన్నా, అతనితో దాగిన విచారం,

# విధుర కృతి

రాజశ్రీ

అరరె! మతి చెడిందేమొ
ఆ విరించికి!
అయ్యో! తెగింది తీగ
నా విపంచికి.

వలపుకరిగి కాలఝరిలో
మిళితమయింది;
మరపురాని మూగబాధ
మథనపడింది.

భూతమనఃపరివేషం
బుసగొట్టింది;
పరపరాగ పరిష్వంగం
పడగెత్తింది.

మనసు విరిగి శకలములై
శిథిలమైంది;
మధుర శ్రుతి విధుర కృతి
గా, మారింది.

ఆకాశం నోరుతెరిచి
ఆవులించింది;
కమ్మని నా జీవితగాథను
కబళించింది. *

దుఃఖంతో కూడిన ఆ బిడ్డపై మమత గమనిస్తూనే ఉన్నాను.


* * *

ఓ రోజు మధ్యాహ్నం రెండుగంటల వేళప్పుడు రాజీ యింటికి బయలుదేరాను. మేడపై డ్రాయింగు రూములో ఎదురుగా కన్పిస్తున్న దృశ్యం చూసి ఆశ్చర్యపోయాను. అతన్ని నేను గుర్తుపట్టాను. కాని నన్ను గుర్తు తెచ్చుకోవడానికి కొంత వ్యవధి తీసుకున్నాడు. క్షణకాలం అతని ముఖం పాలిపోయినట్లనిపించింది. మరుక్షణంలోనే తమాయించుకొని, చిరునవ్వు నవ్వాడు. రాజీ, కృష్ణమోహన్ ఎదురుబొదురుగా కూర్చున్నారు. ఇద్దరూ లేచి నిలబడ్డారు. కృష్ణమోహన్ ఖరీదైన సూటులో అందంగా కనిపిస్తున్నాడు. రాజీ ఒంటిమీది చీర ఏమంత సామాన్యమయిన ధరది కాదు. ప్రసాదరావు భుజంమీద ,పాపను నిద్రపుచ్చుతూ ఎడమవైపు గదిలో పచార్లు చేస్తున్నాడు. అది అతని

మీకు ప్రియతమమైన
వాటి రక్షణకోసం
ఇతోధికంగా
పొదుపుచేయండి

కృతనిశ్చయంతో
పని చేయండి
దేశప్రతిష్ఠతను
పెంపొందించండి

మీ వంటకు మరింత
రుచిని కలుగచేయుండి



OK
ఓ.కె. వనస్పతి
వెజిటబుల్ నూనెలతో
తయారుచేయుబడినది
ఆరోగ్యకరమైనది ... శక్తిని
కలుగచేయునది
విటమిన్ ఎ & డి కలిగియున్న
శుచికరముగా ప్యాక్ చేయబడ్డ
3 వాటమైన సైజులలో దొరకును




ది ఈస్ట్ ఏషియాటిక్ కంపెని
(ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్
మద్రాసు-1

OK
బహుమతి
కూపన్లు
చేర్చండి

EP-EAC 9

## హీనచరిత

కొరకు ప్రత్యేకంగా ఉంచబడిన గది. తలుపులు దగ్గరగా వేసి ఉన్నాయి. కృష్ణమోహన్, రాజీ యిద్దరూ యిష్టాగోష్ఠిలో మునిగి ఉంటే తాను తప్పుకొని ప్రక్కగదిలో ఉండడంలో ఏదో ఉద్దేశ్యం లేకుండా ఉండదు. నిజంగా ఈ సంఘటన నా హృదయాన్ని ఖేదపరిచింది. "రా! తమ్ముడూ! రా!" అంటూ, నన్ను పిలిచి, "కృష్ణ నీ చేతి రుచి యింకా మరిచిపోలేదట. బహుశా ఈ జన్మలో మరిచిపోలేవేమో అంటుంటారు" అన్నది అతనివంక కుతూహలంగా చూస్తూ. కృష్ణమోహన్‌ను ఆమె అంత ముద్దుగా, చనువుగా 'కృష్ణ' అని సంబోధించడం నన్ను కలవరపరిచింది. ఏ వ్యక్తి ప్రవర్తనను నేను నిరసించి, శరీర బలంతో ఎదిరించి, తత్ఫలితంగా తన చదువునే ఆపించివేశానో ఆ క్షుద్రమైన వ్యక్తి ఈనాడు ఆమెకు యింత సన్నిహితుడు ఎలా అయాడు? ఈ గృహంలోని నలతకు కారణం ఇది అయి ఉంటుందా? అనే ప్రశ్నల్లో మునిగిపోయిన నేను చాలాసేపటి వరకూ మాట్లాడలేదు. మౌనంగా కూర్చున్నాను. కాఫీ వద్దనకుండా తాగేసి, వస్తానని చెప్పేసి చకచక బయటికి వచ్చేశాను.

* * *

వారం రోజులు ఒకటే ఆలోచనలతో గడిపాను. రాజీ బిడ్డను చూసి చాలా దినాలయినట్నుంది. ఒకరోజు ఉదయమే బయలుదేరి రాజీ యింటికి వెళ్లాను. మెట్లు ఎక్కుతుంటే డాక్టరు ఎదురయ్యాడు. గబగబా పైకి వెళ్లాను. ఇల్లంతా నిశ్శబ్దంగా ఉంది. అయినా ఆ యింటిలో గోల చేసేవాళ్లు ఎవరున్నారు కనుకా? ప్రసాదరావు గదిలోకి వెళ్ళబోయి సందేహించాను. బయట తలుపుదగ్గర ఆగిపోయాను. "రా, తమ్ముడూ!" రాజీ హీనస్వరంతో పిలిచింది. నా బూట్లధ్వని ఆమె పసిగట్టి ఉంటుంది. లోపలికి వెళ్లాను. పాప కాళ్లదగ్గర రాజీ కూర్చొని ఉంది. ప్రసాదరావు కిటికీకి తల ఆనించి నిలబడి ఉన్నాడు. నేను గబగబా మంచం దగ్గరకు వెళ్ళాను. "పాపకు ఏమన్నా జబ్బు చేసిందా?" గాబరాగా అడిగాను. రాజీ నా రెండు చేతులూ తీసుకొని తన ముఖం దాచుకొన్నది. నేను చలించిపోయాను. ఒక రోజు సాయంకాలం ఇక్కడికి వచ్చినప్పుడు ఆ అమాయకపు పసికందు తండ్రి భుజంమీద నిద్రపోతున్నది. ఇంతలోనే ముంచుకు రావాలా? చిట్టిపాపను నేనే మట్టిచేసి వచ్చాను. ఆ కొన్నిదినాల పరిచయంలోనే ఆపాప నా హృదయంలో నిలిచిపోయింది. కాలం నిర్ణయించిన సరిహద్దుల్లో ప్రతి కదలికా కదలాలి. మన కృషి, మన ధ్యేయం, మన త్యాగం, సర్వం కాలం చెప్పుచేతల్లోనే ఉంది. ఆ కాలమే చిన్నారి రాజీ బిడ్డను గతంలో కలిపివేసింది. అయినా

ఆ శిల్ప తన బోసి నవ్వులతో తన భాషలో చెప్పిన ఉత్సుకతా నా హృదయంలో ఇప్పటికీ నిలిచిఉంది.

* * *

పాప పోయి ఎన్నో దినాలు కాలేదు. ఊహించ రాని విధంగా జరిగింది. ప్రసాదరావు ఎవరికీ కనపడలేదు. అత నెటు వెడుతున్నదీ సూచించ లేదు. అయినా అతను నాకు వ్రాసిన లేఖ ఇప్పుడు లేకపోయినప్పటికీ యింకా జ్ఞాపకం ఉంది.

"శేసరిగారూ,

నేను ఎవరికీ లేఖ వ్రాయకూడదనే అనుకున్నాను కాని, మీరు నా హృదయంలోని బరువును అర్థం చేసికొని ఉంటారనే నమ్మకం నాకుంది. అందుకనే వ్రాస్తున్నాను. నేను ఈవిధంగా వెళ్ళిపోవడం వలన ఎవరికీ, ఎటువంటి నష్టమూ ఉండదు. మీకు చాలా దినాలనుంచీ చెప్పాలనుకున్న విషయాలు ముఖాన చెప్పలేక పోయాను. కృష్ణమోహన్ నా ప్రాణస్నేహితుడు. అంతేకాదు. ఒకనాడు అతని తండ్రీ, నా తండ్రీ ప్రాణస్నేహితులు. నా పెళ్ళి జరిగినప్పుడు వాడు మైసూరులో ఉండి రాలేకపోయాడు. ఆ కారణాన కృష్ణమోహన్ నా యింటికి ఓ రోజు వచ్చాడు. ఎంతో ఉల్లాసంగా నాతో అతని యింటి నుంచి నాయింటివరకూ వచ్చాము. రాజేశ్వరిని పరిచయం చేసినప్పుడు అతని ముఖం మాడి పోయింది. ఉన్న కొద్ది క్షణాలూ ముభావంగానే గడిపాడు. నేనది గమనించకపోలేదు. అయినా నాలో ఏ అనుమానాలూ కలుగలేదు. రాజీని నేను మనసార ప్రేమించాను. అదే నా నేరమయింది. నా చిట్టితల్లి పుట్టిన తరువాత కృష్ణమోహన్ తప్పనిసరిగా రావలసి వచ్చింది. అందుకు నేనే కారణమేమో? రానన్నాడు. కారణం అడిగితే ఏమీ లేదన్నాడు. పాపను చూడటం నీకు యిష్టం లేదా అంటే తడబడ్డాడు. తప్పనిసరిగా వచ్చాడు. అయితే ఈసారి వాళ్ళిద్దరూ మాట్లాడుకొన్నారు. అదీ నా ఎదుటే. ఆనాడు జరిగిన సంఘటన ఉన్నది ఉన్నట్లు కృష్ణమోహన్ నాకు రాజీ ఎదుటే చెప్పేశాడు. 'ఇక నీయింటికి రాలేక పోయేవాడిని, ప్రసాద్. కాని, నీ పాప నన్ను ఆకర్షిస్తోందిరా' అన్నాడు. మేము ముగ్గురమూ మనస్ఫూర్తిగా నవ్వుకున్నాము. ఎక్కడో వందల మైళ్ళ అవల ఉన్న మాగురించి, ముఖ్యంగా మా దేహబలం గురించి చాలాసేపు ముచ్చట్లు సాగాయి. అప్పటినుండీ కృష్ణ తరుచుగా రావటం మొదలుపెట్టాడు. రాజీ అతనియందు ప్రత్యేకమయిన శ్రద్ధ చూపటం మొదలుపెట్టింది. నేను లేనప్పుడు కూడా వాడు సంకోచం లేకుండా వస్తున్నాడంటే వాడి స్థానం మరిచిపోయి, మా స్నేహం విలువ మరిచిపోయి, పట్టపగలు స్నేహితుని భార్యతో కలిసి సినిమాలకూ, పార్కులకూ వెళ్ళుతున్నాడంటే ఆ దోషం ఎవరిది? వాడితత్వం నాకు తెలుసు. వాడి అందం అందరికీ తెలుసు. నన్ను నేను మోసం చేసుకొన్నాను. ఓవిధంగా లోకం దృష్టిలో నేను పిరికివాడిని; దుర్బలుడిని. మీరే నా స్థానంలో ఉంటే, లేక మీకే ఉన్నది ఉన్నట్లు చెబితే ఏమి జరిగేదో, ఆ పరిణామం ఎలా ఉండేదో నేనూహించుకోగలను. నేను రాజీని సరిగా అర్థం చేసుకోలేక పోయానా? రాజీకి నేను తగినవాడిని కానా? అని ఈనాడు ఆలోచించడానికి నాకు వ్యవధిలేదు. సభ్య సమాజంలో నాకు స్థానంలేదు— అని అనుకొంటున్నాను. నేను తప్పుకోవడమే మంచిది. ఏ బంధం నాకు ప్రతిబంధకం అయి నిలుస్తుందనుకొన్నానో ఆ ఆ బంధంకూడా తొలగిపోయింది. ఏ ఆకర్షణకు తాను లోనయిందో, అందుతో ఆమె సుఖపడితే నాకు సంతోషమే. నా ఆస్తిలో ఓ పదివేల రూపాయలు మీకు చెందుతవి. ఆ డబ్బు దిక్కులేని చిట్టి పాపలకు పనికివచ్చేటట్లు చేయండి. ఆ నమ్మకం నాకుంది. మిగతా స్థిరచరాస్తులన్నీ రాజీకి చెందుతవి. నాగురించి, నా ఉనికినిగురించి వృథా ప్రయత్నాలు చేయకండి. నేను కోరేది ఇంతకంటె ఇంకోటి లేదు.

సెలవ్.
ప్రసాదరావు."

* * *

రాజీ తల్లి చనిపోయింది. కొంత ఆస్తి అప్పగించి మరీ పోయింది. తండ్రి చిన్నప్పుడే కన్ను మూశాడు. ఇప్పుడు నా అన్నవాళ్ళు రాజీకి ఎవరూ లేరు. ప్రస్తుతం ఆమె పరిస్థితి ఎవరికయినా ఖేదాన్నికలిగిస్తుంది. అయినా ఆమెను మంచితోవ లోనికి మళ్ళించగలననిగాని, గడవబోయే దినాలు ఆదేశించగలననిగాని నాకు నమ్మకం, ధైర్యం లేవు. రాజీ ఒకనాటి నన్నటి ఎర్రటి పిల్లకాదు; జడపట్టుకు లాగి ఓ దెబ్బవేసి బుద్ధిచెప్పడానికి. వయస్సులోనూ, ధనంలోనూ, నిశ్చయంలోనూ నాకంటె పెద్దది, ఆమె తన మంచీ, చెడూ నిర్ణయించుకునే సమర్థురాలు. అయినా ఆమె స్త్రీ అని, అబల అని, సంఘంలో ఆమె స్థానం, విలువ నాకు గుర్తు ఉన్నాయి. అందువల్ల నేను రాజీని తప్పనిసరిగా కలుసుకోవాలిగదా?

నన్ను చూడగానే "రా, తమ్ముడూ!" అంది. ఆ పిలుపులో పెద్ద తేడా ఏమీ లేనట్టే ధ్వనించింది. కానీ, నాకు అది సాధారణంగాలేదు. ఇంట్లో యిదివరకటి నౌకర్లు ఎవరూ కనపడటంలేదు. యజమానితోనే వాళ్ళూ పోయారా అనిపించింది. క్రొత్తవాడుఒకడు, బొత్తిగా కుర్రాడు, పన్నెండు సంవత్సరాలుఉంటాయి — వాడు ఆదరా బాదరా కిందకు దిగుతుంటే "ఏమీ వద్దు. నేవెళ్ళాలి" అన్నాను. "నీవు వెళతానన్నా నేను వెళ్ళనివ్వను. నా పాపం నీముందు పరచనిదే నేను జీవించలేను" అన్నది. అలా అంటున్నప్పుడు ఆమె ముఖం మీద నాకు ఏదో వికృతమైన రూపు గోచరించింది. ముఖం ప్రక్కకు తిప్పుకున్నాను. రాజీ కళ్ళు ఒత్తుకుంటూ ఏదో చెప్పబోయింది.

"నీవేమీ చెప్పవద్దు నాకంతా తెలుసు"అన్నాను. ఆమెలో ఏవిధమైన భావమూ ఉత్పన్నంకాలేదు. చలనం లేకుండా అలా నేలమీద, ఖరీదైన తివాచీమీద కూర్చుంది. ఆమె శరీరంమీది ఖరీదైన ధవళవస్త్రం, కొద్ది దినాల్రకితం ఆమె రూపాన్ని ఒకసారి నాకు జ్ఞప్తికి తెచ్చింది. నౌకరు కుర్రాడు ఏమేమో తీసుకువచ్చాడు. నేనేమీ తీసుకోలేదు. కాఫీమాత్రం తాగబోతుంటే రాజీ చేతిలోని కప్పు తీసుకొని, "నన్ను చంపుకు తిన్నట్టే" అంది. ఆమె ఒట్టు నేను భరించలేకపోయాను. ఆ నిశ్చయంతోనే తిన్నాను.

జీవితాన్ని మార్చివేయడానికి, ఆత్యాత్మ స్థాయిని అందించడానికి, అధఃపతనాన్ని కలిగించడానికి క్షణం చాలు. క్షణంలో తప్పటడుగువేస్తే, యుగాలే మచ్చను మోస్తాయి. ఎన్నో అడగాలని, ఎన్నెన్నో చెప్పాలని వచ్చిన నేను, ఏమీ మాట్లాడకుండానే ఇంటిముఖం పట్టాను.

* * *

ఉద్యోగ ప్రయత్నంలో ఓ నెలదినాలు ఊళ్ల తిరుగుడుతో గడిచిపోయాయి. ఈ నెల్నాళ్లల్లోనూ కృష్ణమోహన్ ఓ డజను సార్లయినా



ముగురమ్మలు
చిత్రం— ఎస్. వి. రామారావు (మద్రాసు-2)

రాకుండా ఉంటాడా? ఆమేను తాను ఓదార్చడానికి ప్రయత్నం చేసి ఉండడా? అంత మూర్ఖుడా? బి. ఏ. చదివాడే? అనుకొన్నాను. నాకు ఉద్యోగం దొరికినట్లే. అందుకు సందేహం లేదు. అందువల్ల ఇంక పై చదువుకు ఉన్న కొద్ది స్థిరాస్తినీ కరిగించవలసిన అవసరం తప్పిపోయింది. ఈ సంగతి చెప్పినప్పుడు రాజీ సంతోషిస్తుందనుకొన్నాను. కాని, అందుకు విరుద్ధంగా అన్నది. "నీవు యింకా చదివితే బావుంటుంది. ఐ. ఏ. ఎస్. పూర్తి చెయ్యి. ఇది నా కోర్కె, తమ్ముడూ. నీ విగ్రహాన్ని కలెక్టరు హోదాలో చూడాలని ఉంది. డబ్బుకోసం నీవు ఆలోచించకు" అనికూడా అన్నది. ఆమె ఆమాట అన్నప్పుడు సిగ్గుతో నా తల వంగిపోయింది. అన్నాను: "డబ్బు చాలా ఉంది. మీ ఆయన వెళుతూ వెళుతూ పదివేలు అప్పగించిపోయారు అనాథ బాలురకని. ఆ నిధి నేను ఉపయోగించుకోవచ్చుగా?" నా మాటల్లోని ఏదో వ్యంగ్యం

ఆమెను బాధించి ఉండవచ్చు. రాజీ తల వంచుకొంది.

"సరే. నీ యిష్టం వచ్చినట్లే చెయ్యి. కాని ఉద్దేశ్యపూర్వకంగా నే నేతప్పూ చేయలేదు. ఒక్కసారి తన స్నేహితునితో సినిమాకి, ఓసారి పబ్లిక్‌పార్కుకి వెళ్ళి రావటమే నా పాపం అయింది. అందుకాయన నగ యిలా శాశ్వతంగా సాధించ దలుచుకొన్నారు. ఆపాసభారం ఈవిధంగానా నెత్తిన ఎత్తి ఆయన తప్పుకోవటం బాగానే ఉందికదూ? 'తలనొప్పిగా ఉంది. నేను రాను. మీరు వెళ్ళండి' అని ఎంత నిండయిన హృదయంతో చెప్పినట్లు నటించారు. అన్నా! తరుచుగా తన స్నేహితుడు వస్తున్నప్పుడు అతి ఘనరి ప్రమేయం? ఒకనాడు నన్ననమానించి నా తమ్ముడితో చెంపదెబ్బ తిన్న ఓ వ్యక్తి ఇలా నాయింటికి మాటిమాటికీ రావటం ఎవరిమూలంగా? ఎన్నో సంవత్సరాలకు పూర్వం జరిగిన ఆ సంఘటన గుర్తుచేసి ఈనాడు తన్ను క్షమించమని, మనస్ఫూర్తిగా తాను పశ్చాత్తాప పడుతున్నానంటున్న ఆ మనిషిని నేను క్షమించానంటం, అవన్నీ యిప్పుడు ఎందుకూ అనేయటం, అదీ ఆయన ఎదుటే—నా దోషం అయింది. ఆ కారణానే అతను బహుశా తరుచూ వస్తుంటే తాను అపార్థాలు తీసుకొంటూ, హృదయాన్ని క్షోభపెట్టుకుంటూ నలిగిపోయారన్నమాట. ఒక్కమాట....ఒక్కమాట అతనితో చెప్పితుంటే ఇలా జరిగేదా? ఈనాడు నలుగురూ నన్ను చూసి నవ్వేవారా? ఈ పాపంతో నా తల ఇంకా ప్రద్దలు కాలేదు. ఇక నీవుకూడా నన్నేవిధంగా అర్థం చేసికొని ఉంటావో ఇప్పుడు నేను ఊహించుకోగలను. మీరంతా నన్ను ఇలా చిత్రవధ చేసినా ఈ జన్మకిక సార్థకత లేదేమో, తమ్ముడూ!" అన్నది.

యథార్థం ఇదా? ప్రసాదరావు తను వ్రాసినట్లు అంత బలహీనుడా? తన స్నేహితుణ్నే, భార్యను తన స్థానంనుంచి ఎలా చూడగలిగాడు? ఊహించరాని విధంగా జరిగిన ఈ దుర్ఘటనలు నా మస్తిష్కాన్ని వేడెక్కించాయి. ఇంక ఒక్క క్షణం ఆమె ఎదురుగా నిలువలేకపోయాను.

• • •

ఉద్యోగంలో చేరాను. మా ఊళ్ళోనూ ఓ బ్రాంచి ఆఫీసు ఉండడంవలన అతిప్రయత్నం మీద ఇక్కడే వేయించుకొన్నాను. కృష్ణమోహన్, రాజీ యింటికి తరుచుగా వస్తూ ఉండటం గమనిస్తూనే ఉన్నాను. చాలా దినాలకు ఒక్కోసారి రాజీని చూడడానికి వెళ్ళుతూ ఉండేవాడిని. అప్పుడు రాజీ ఎంతో నిండుగానే కనిపిస్తూ ఉండేది. తన బ్రతుకు ఇలా అయిందని ఆమె ఎల్లప్పుడూ చింతిస్తూందని, ఆమెను ఓదార్చ వలసిన బాధ్యత నాకు లేదా అనీ, నేను నాలో అనుకోవడానికి ఆమె ఎటువంటి అస్కారమూ యివ్వలేదు.


ఒకరోజు సినిమా హాల్లో కృష్ణమోహన్ ప్రక్కన రాజీనిచూసి నిర్ఘాంతపోయాను. మరునాడు ఆఫీసుకు సెలవు. తప్పకుండా రాజీని కలుసు

# హీన చరిత

కోవాలనీ, ఆమె భవిష్యత్తు గురించి మాట్లాడాలనీ అనుకొన్నాను. ప్రొద్దున్నే బయలుదేరుతూ, అసలు నేనెవరు ఆమెను ఏవిషయంలోనైనా శాసించడానికి? ఆమె జీవితపు మార్గాలను నిర్ణయించడానికి? అని ప్రశ్నించుకొన్నాను. నేను ఆమె సోదరుడనని అనాటి నన్నని ఎత్రటి పిల్లకూ, ఈనాటి రాజేశ్వరికీ ఆ భావంలో మాత్రం మార్పు వచ్చి ఉండదనీ, అది ఏనాటికీ అసంభవమనీ సమాధానం చెప్పుకొన్నాను.

నేను వెళ్ళేటప్పటికి రాజీ తన దీర్ఘ కేశపాశాన్ని ఆరబెట్టుకొంటున్నది. ఆదమరపుగా ఉందేమో నా బూట్ల చప్పుడు విని "రా, తమ్ముడూ" అంటూ పమిట సర్దుకుంటూ లోపలికి దారితీసింది. నేను సోఫాలో కూర్చున్నాను. చాలాసేపు ఆమెతో ఎలా సంభాషణ మొదలుపెట్టాలో అర్థంకాక తికమక పడ్డాను. "నాకు తెలుసు. రాత్రి నన్ను ఆ విధంగా చూశావు. అందుకే ఇంత ఉదయాన్నే వచ్చావు. అవునా?" అంటూ చిరునవ్వుతో నా ముఖంలోకి చూసింది. హఠాత్తుగా ఆమె యిలా అంటుందని నేను కలలోనయినా ఊహించలేదు. నా ముఖం సిగ్గుతో వంగింది. కాసేపు నిశ్శబ్దం తాండవించింది.

రాజీ లేచి నిలబడింది. "ఇంత పెందరాళే నీ ప్రియమైన అక్క భవిష్యత్తును, క్షేమాన్ని భద్రంచేయటానికి బయలుదేరివస్తూ కాఫీ గూడా మరిచిపోయి ఉంటావు" అంది. నిజంగా అంతే. నేను కాలకృత్యాలు తీర్చుకొని స్నానం చేసుకొని వచ్చాను. ఆమె చిటికెలో గ్రహించింది. నిజంగా రాజేశ్వరికి యిటువంటి శక్తి అసామాన్యంగా ఉంది. నేను క్షణంలో ప్లేట్లు



'వెనకబడనే నా పడవ'
చిత్రం—కాటూరి కృష్ణమూర్తి (నూతక్కి)

ఖాళీచేసి, కాఫీ కప్పు అందుకొన్నాను. నా ఫలహార విధానం అంతా అత్యంత శ్రద్ధతో పరిశీలించి, "అనాటి పెంకి కేసరికి, ఈనాటి కేసరికి ఈ విషయంలోమాత్రం ఏమీ తేడాలేదు. కేసరి ఫలహారాలు తింటుందో లేదో గాని, నీ తాతగారు పెట్టిన పేరు ఈ విషయంలో నీకు సార్థకం అయింది, కేసరీ!" అన్నది. నేను గట్టిగా నవ్వాను. పనికుర్రాడు ప్లేట్లు పట్టుకుపోయాడు. క్షణంలో రాజీ ముఖం గంభీరంగా మారిపోయింది. అప్పటి రాత్రి ముఖం ఇప్పటికీ కళ్ళల్లో మెదులుతున్నది.

"నీ ఉద్దేశ్యం నాకు తెలుసు, తమ్ముడూ. నీవు ఏ సంఘం, ఏ కట్టుబాట్లు మొదలైనవాటి గురించి చెబుతావో అవి నాకు బాగా తెలుసు అవి నీకు తెలికుండా ఉండదు."

ఆమె నన్ను కించపరుస్తున్నదని నేను ఎప్పుడూ అనుకోలేదు. అప్పుడూ అనుకోలేదు. "కృష్ణ మాటిమాటికీ ఇక్కడకు రావటం గురించి, మే మిద్దరం అలా తిరగడం గురించి నీవు ఆలోచిస్తున్నదీ, చెప్పబోయేదీ నే నూహించుకోగలను. ఆయన వెళ్ళుతూ వెళ్ళుతూ ఓ కాగితంముక్కలో అలా చెప్పకపోయినా బావుండును. ఎవరికీ కలుగని భావాలు ఆయనలో కలిగి నిర్మలమయిన వాళ్ళల్లో నిజంగా అంకురాలు వేశాయి." ఆమె ఆగింది.

నేను అదిరిపోయాను. ఆమె ముఖంలోకి చూశాను. రాజీ గంభీరంగా అలా నిశ్చలంగా చూస్తూ ఉంది. ఆమె ముఖంలో ఏ మార్పూ లేదు.

"నీవు వివాహితవు." బహుశా ఈ ఒక్క మాట నొక్కి అన్నానుకొంటాను. ఈ మాటకు ఆమె పేలవంగా నవ్వింది. "నిజమే, తమ్ముడూ, ఈ విషయం. వివాహ మంత్రోచ్చారణతో ఆయన ఏనాడు నా కంఠాన్ని బంధించి భార్యను అని లోకానికి చాటారో, ఆ మంత్రాలు ఈనాడు ఏ విలువా లేనివిగా చేసి వెళ్ళిపోయారు. ఇప్పుడు ఈ నింద మాసిపోతుందా? పోదు. ఇది కొరకరాని కొయ్యలా నిలిచిపోతుంది. నేను ఆ క్షణాలను గుర్తుతెచ్చుకొంటూ ఆ వేదమంత్రాలకు విలువనిస్తూ తద్వారా జీవితాన్ని నరకం చేసుకోనా? దాని ఫలితం ఇది అని మురిసిపోగలనా? ఓ అబల, స్త్రీ కోరేది ఇదా? చెప్పు, తమ్ముడూ." ఉద్రేకంగా ఆగింది.

ఆమెతో తర్కించాలనిగాని, ఉచ్చ నీతులు గుర్తుకు తేవాలనిగాని నే ననుకోలేదు. ఆ ధైర్యం నన్నుగిల్లింది. కానిఅన్నాను: "సమాజం..."

"అవును, సమాజం. ఏ సమాజం క్షణం వరకూ పరస్పరం ఎరుగని ఇరువురిని ఒకటి అన్నదో, అతను జీవితాంతం నిలువ నివ్వవలసిన ఓ జీవిని నిర్దాక్షిణ్యంగా విడిచి వెళ్ళిపోవడాన్ని సమర్థిస్తున్నదో ఆ సమాజం దీనినిమాత్రం ఎందుకు సహించదు? ఒకచోట ఓ నిలువా, ఓ చోట ఓ తీర్పా, తమ్ముడూ?" అన్నది.

"కావచ్చు. అదే సమాజం ఒక వేళ ప్రతి

చాలా ఆలోచిస్తూ హృదయాల్లోకి పోతూ తీర్పులు ఇవ్వాలంటే బహుశా దాని గాడి తప్ప వచ్చు."

"నీవన్నదే నిజమయితే ఇక నా స్త్రీత్వానికి విలువ లేనట్టేనా? స్త్రీ జన్మించేది ఇందుకా, తమ్ముడూ? కృష్ణ నీకు తెలిసినంతకంటె నాకు ఎక్కువగా తెలుసుననుకొంటున్నాను. అందుకు సందేహం లేదు కూడా. పాపని నీవెలా ప్రేమించావు? అతనూ అలాంటి స్థితిలోనే ఇప్పుడున్నాడు."

ఈ 'ప్రేమ' అనే పదం వినగానే నా ఒళ్ళు గగుర్పొడిచింది. అది చిన్నపిల్లాడి ఆటవస్తువులా ఎలా దిశలు మారుతూ ఉంటుందో, పెద్దలు చెప్పినట్టు అదెంత గ్రుడ్డిదో నా కంటె ఈ రాజేశ్వరికి ఎక్కువగానే తెలుసు. దానికి సందేహం లేదు. అయినా ఈనాడామెను ఏ శక్తులు ఆవేశించాయో అర్థంకాక తికమక పడ్డాను.

"నీతో వాదించగలననే ధైర్యం నాకు లేదు. అయినా అందువల్ల లాభం కలుగుతుందని అంత కంటె లేదు" అని నిలబడ్డాను.

రాజీ మెట్లవరకూ వచ్చి "మళ్లీ ఓసారి రా, తమ్ముడూ!" అన్నది.

ఇంటికి చేరేవరకూ దీనత్వంతో నిండిన ఆ పిలుపు నా చెవుల్లో మార్మోగి దుఃఖంతో నా గుండెల్ని కదిలించింది.

• • •

తరువాత చాలాదినాలు నేనామెను కలుసుకొన లేదని గుర్తు ఉంది. ఆమె నిర్మించుకొన్న భవిష్యత్తు, ఆమెకు సుఖవంతమవుతుందా? ఆమె గడపబోయే దినాలను గురించిగాని, సంవత్సరాలను గురించిగాని నేను అంతగా ఆలోచించలేదు. నాకూ ఒక సహధర్మచారిణి ఏర్పడిన తరువాత గాబోలు ఓసారి కలుసుకున్నాను. అప్పటి ఆమె రూపూ, ఇంటిస్థితి చూసి నేను ఆశ్చర్యపడలేదు. నాకు ఎప్పటికప్పుడే తెలుస్తూనే ఉన్నాయి. వళ్ళలో ఆమె స్థిరాస్తులు ఎప్పుడో యితరుల పాక్కయి పోయినాయి. ఏమన్నా ఉంటే బాంకులో ఉండవచ్చు. "మరి ఏ పాపమూ ఎరుగని ఈ రెండేళ్ల పసివాడిని ఏమార్గాన పడపాలని నీ ఆలోచన?" అని అడగాలనుకొన్నాను. కృష్ణమోహన్ ఈ రెండేళ్లల్లో ఎంత మారిపోయాడో నాకు తెలుసు. రాజేశ్వరే అతడిని వివాహానికి ప్రేరేపించిందని, నేను విన్నది నిజమేనని తెలిసింది. అతని ఆస్తులు ఏనాడో మట్టిలో కలిపారు. తుచ్ఛమయిన ఈ ధనాలు అశాశ్వతమని అతనూహించినా, అతని భార్య తన కొంగున ముడివేసుకోవడానికి వ్యర్థప్రయత్నాలు చేసి విజయం పొందింది. ఇప్పుడు రాజేశ్వరి నిశ్చలంగా, నిర్భరంగా దినాలు గడుపుతున్నదని నేనెలా అనుకోనూ?

"మరదల్ని చూస్తావా?" అంటే, "వద్దు తమ్ముడూ, వద్దు. ఈ పాపంలోనికి ఆమెని తీసుకు రావద్దు" అని కళ్ళు తుడుచుకొన్నది.

ఫోటో చూపించాను. ఆమె చాలాసేపు తీక్షణంగా చూసి "నీకు తగిన సహధర్మచారిణిని ఎన్నుకున్నావు, తమ్ముడూ! నాకు ఆనందంగా ఉంది" అన్నది. "మమ్మల్ని ఆశీర్వదించు" అన్నాను. ఆమె క్షణకాలం స్తబ్ద అయిపోయింది. దుఃఖంతో నిండిన గొంతుతో అంది: "అంత విలువ నాకున్నవ్వకు, తమ్ముడూ. నాగుండె బ్రద్దలు అవుతోంది. ఆ విలువ, భాగ్యం నాకు లేవు నిజంగా."

నేను చిరునవ్వు నవ్వి అన్నాను: "సంఘం దృష్టిలో కాదు నిన్ను కోరుతున్నది. చిన్నప్పుడు నీ జడ పట్టుకొని లాగి మూర్ఖంగా నిన్ను శిక్షిస్తూ నీ దుఃఖానికి కారకుడనయిన నీతమ్ముడులా, నీవు ఏ మూర్ఖశక్తికో లోనయిపోయినప్పుడు అందుండి తప్పించలేక, నిన్ను రక్షించలేకపోయిన దుర్బలుడుగా నిన్నడుగుతున్నాను."

రాజీ నిలబడలేకపోయింది. ఒక్క ఊపున పోయి గదిలో పడింది. కుర్రాడిని దగ్గరకు తీసుకున్నాను. వాడు బిక్కుబిక్కుమంటూ నాదగ్గర కూర్చున్నాడు. కాస్సేపాగి రాజేశ్వరి నా ఎదురుగా కూర్చుంది. కన్నీటితో కల్మషమయిన తన ముఖాన్ని కడిగేసుకొని వచ్చిందని నాకు తెలుసు.

కాస్సేపు నా సంసారం గురించి ఉత్సాహంగా ప్రశ్నలు వేసింది. ఏమాత్రం సంపాదించావు అని కూడా అడిగింది. నాకు గుర్తు వచ్చి అప్పుడన్నాను: "ప్రసాదరావు నాకు అప్పగించిన పదివేలూ అలానే ఉన్నాయి. అతను సూచించినట్టు ఓ అనాథ బాలుని అక్కర కొరకు ముందే కలగన్నాడేమో అనిపిస్తున్నది." రాజీ కొడుకును దగ్గరకు తీసుకొని గుండెలకు హత్తుకొన్నది. జలజలా ఆమె నిర్మలమయిన పాలిపోయిన చెక్కిళ్ళపైనుంచి కన్నీటికణాలు జారిపోతున్నప్పుడు, 'ఎందుకు అలా అన్నానా?' అని బాధపడ్డాను. కాస్సేపు మౌనంగా గడిచింది. ఆ నిశ్శబ్దం భరించలేకపోయాను. వస్తానని చెప్పి మెట్లు దిగుతుంటే "మామయ్యని మళ్లీరమ్మని ప్రార్థించు బాబూ!" అని ఆమె అనటం నాకు వినిపించింది. వెనుదిరిగి చూశాను. వచ్చీరాని భాషతో మామయ్యా అనటానికి తిప్పలు పడుతున్న వాడు అమాయకపు ముఖంతో అప్పుడు నా హృదయంలో స్థానం సంపాదించాడు.

• • •

ఆ తరువాత గడిచిన బరువైన దినాలగురించి ఎలా వ్రాయాలో, ఏభాషలో చెప్పాలో తెలియటం లేదు. ఒకే మాటలో చెప్పాలంటే రాజీ దుర్భరమైన మనోవ్యథతో, మరోప్రక్క గ్రుడ్డి విశ్వాసంతో దినాలు గడిపిందనవచ్చు. ఆ పరిస్థితి చూసి, ముఖ్యంగా ఏ పాపమూ ఎరుగని ఆ పిల్లవాడిని చూసి ఆమెకు ఏదో విధంగా సహాయం చేయాలని వ్యర్థప్రయత్నాలుచేశాను. చిన్ననాటినుండీ [illegible] తన [illegible] అన్ని సంబంధాలూ తెంచుకొని, ఓనాడు పూర్తి



వెల్లూరు కోటలో శిల్పఖండం
ఫోటో — మోహన్ రావు

ఐశ్వర్యంతో ఉన్న తన భర్త వల్లే ఈనాడు అతి సామాన్యంగా చేరు [illegible] సంగతి తెలిసి ని[illegible]ర్పాను. రాజీ నాతో అన్నది—"ఏ విశ్వాసంతో ఈ జీవితం గడుపుతున్నానో, ఈ జీవిని ప్రేమిస్తున్నానో ఆ నమ్మకం నానుండి వేరుకాదనే నా నమ్మకం. నేనీ సమాజానికి భయపడలేను. భయపడి పారిపోను. నా బాబుని మీ సమాజంలోనికి పంపి, ఈ కట్టుబాట్లే గొప్పవో, లేక మానవజన్మే విలువయినదో చూస్తాను, కేసరీ" అని.

ఈనాటికీ హీనస్వరంతో పలికిన ఆమె గంభీరమైన మాటలు నాకు వినిపిస్తున్నాయి. కాని, ఆమె ఏ విలువతో తన సంతానాన్ని చూడాలని వాంఛించిందో, ఏ దృఢవిశ్వాసంతో కాలాన్ని భారంగా నెట్టేస్తూ వచ్చిందో ఆ కాలం ఆమెను, తనలో లీనం చేసికొంది. ఏ జీవితాన్ని ఆమె నమ్ముతూ ప్రేమించిందో ఆ జీవితం ఆమెను మోసంచేసి ఓడించింది.

ఈనాటి బాబును ఆమె చూడలేదు కాని, సంఘంలో విలువలేని ప్రాణులు, ఆ హద్దులు దాటిన జీవులు, తాము సృష్టిస్తున్న ప్రాణులను కాపాడే బాబులో ఒకనాటి రాజీనిచూసి జీవితం విలువను పెంచుకుంటాయి.

కాని, పరిస్థితులకు లొంగి, సంఘాన్ని [illegible] సంఘం దృష్టిలో ఓ పతిత — హీనచరిత. ★